ఓపెన్ స్కూల్ కోర్సుల్లో డిసెంబర్ 6 వరకు తత్కాల్ ప్రవేశాలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సార్వత్రిక విద్యా పీఠం (ఏపీ ఓపెన్ స్కూల్) ద్వారా నేరుగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరడానికి డిసెంబర్ 6 వరకు తత్కాల్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తూ మరో అవకాశం ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. నేరుగా 10వ తరగతి లోనికి, పది ఉత్తీర్ణత పొందిన వారు నేరుగా ఇంటర్మీడియట్‌లోకి డిసెంబర్ 6వ తేదీ లోగా తత్కాల్ ద్వారా చేరవచ్చున్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జిల్లాలో ఉన్న అధ్యయన కేంద్రాల ద్వారా 6వ తేదీ లోగా నమోదు కావాలన్నారు. ఇప్పుడున్న ఫీజులతో పాటు ప్రతీ విద్యార్థి అదనంగా 600 రూపాయలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జిల్లాలో ఉన్న అధ్యయన కేంద్రాలు, అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలన్నారు. అలాగే పూర్తి సమాచారానికి ఓపెన్ స్కూల్స్ జిల్లా ఇంచార్జ్ పెనుమత్స కృష్ణంరాజు, ఫోన్ నెంబర్: 8008902915లో సంప్రదించవచ్చున్నారు.

13 ఏళ్ల నిరీక్షణకు తెర.. 246 మంది రైతులకు 186 ఎకరాల భూమి అప్పగింత

- రికార్డుల్లో లోపాల సవరణకు ఆదేశాలు.. తక్షణమే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలి
- ఆన్‌రాక్ కంపెనీలో నిర్వాసితులకే ఉద్యోగాలు ఇవ్వాలి: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - నర్సీపట్నం : గత 13 ఏళ్లుగా రికార్డుల్లో చిక్కుకుపోయిన భూ సమస్యను పరిష్కరించి, మాకవరపాలెం మండలానికి చెందిన 246 మంది రైతులకు 186.14 ఎకరాల భూమిని తిరిగి అప్పగించినట్లు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2012లో ఏపీఐఐసీ కోసం సేకరించిన భూముల్లో రికార్డుల పరమైన లోపాలు తలెత్తాయని, దీంతో రైతులు తమ భూమి ఎక్కడుందో తెలియక, రుణాలు అందక, ప్రభుత్వ పథకాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ?ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో సమగ్ర విచారణ జరిపించినట్లు తెలిపారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్ గారు పాత రికార్డులన్నింటినీ పరిశీలించి, ఆ భూములను తిరిగి రైతులకు అప్పగిస్తూ (ఆర్.సి. నెం. 1219/2025/డి3) ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. తక్షణమే ఆర్డీవో, ఎంఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు, రైతు భరోసా వంటి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌రాక్ అల్యూమినియం కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల వివరాలను స్పీకర్ వెల్లడించారు. కంపెనీ నిర్వహణలో భూములు కోల్పోయిన రైతులకు, స్థానికులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని షరతు విధించినట్లు చెప్పారు. ?నిర్వాసిత కాలనీలో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులను వెంటనే పూర్తి చేయాలి. ఉద్యోగాల విషయంలో సిఫార్సులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోనని, అర్హులైన నిర్వాసితులకే న్యాయం జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం లో ఆర్ డిఓ వివి.రమణ, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు, మాకవరపాలెం తహసీల్దార్ వెంకటరమణ, మాకవరపాలెం టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లునాయుడు,రాచపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభలో పనులు గుర్తింపు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం చేపడుతున్న అనేక పనులను ఉపయోగించుకోవాలని మండల టీడీపీ మహిళా అధ్యక్షు రాలు రుత్తల రమణమ్మ అన్నారు. మంగళ వారం ముషిడిపాలెంలో సర్పంచి సత్యవతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ ఉపాధి నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. ఉపాధి నిధులతో చేపట్టే పనుల గుర్తింపు జరుగుతుందని, అవసరం ఉన్న రైతులు, ఉపాధి హామీ శ్రామికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈసీ దేముడు తెలిపారు. చెరువుల అభివృద్ధి, పంట కాలువల పూడికతీత, కందకాల తవ్వకాలు, రాతిపేర్పు, నీటి కుంటల ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు లగుడు శ్రీనువాస్, పంచాయతీ కార్యదర్శి రమేష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

కేవీకే కొండంపూడి శాస్త్రవేత్తలు శిరిజాం పర్యటన

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని శిరిజాం గ్రామంలో కెవికే కొండెంపూడి శాస్త్రవేత్తలు మంగళ వారం వరి పంటలు పరిశీలించి ప్రస్తుతం వరి పంటపై ఆశిస్తున్న రెల్ల రాల్చిపురుగు మాని పండు తెగులు పై రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాని పండు తెగులును రాకుండా నివారించడానికి వరి పంట పొట్ట దశలో ఉన్నప్పుడే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ తెగులు ఆశించడం వలన ధాన్యం నాణ్యత ప్రమాణాలు తగ్గుతాయన్నారు వీటి నివారణకు ప్రొపి కొనజోల్ 1 మిల్లీలీటరు ఒక లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలన్నారు ప్రస్తుతం ఉన్న వరి పంటలో ముఖ్యంగా ఆర్జిఎల్ 25,37 రకంలో రెల్ల రాల్చు పురుగు ఆశిస్తున్నందున రైతులు ముందుగానే గమనించి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు ఉధృతి ఎక్కువైతే వరి పంట దిగుబడులు గణనీయంగా తగ్గిను కాబట్టి వరి పొలంలో పురుగును గమనించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మిల్లీలీటర్లు లేదా క్లోరిపై రి పాస్1.5 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి చొప్పున పిచ్చిగారి చేసినట్లయితే తొలి దశలోనే ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చునని అన్నారు రైతులు అధికారిల సూచనలు పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లు ఎన్ రాజ్ కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్ సత్తిబాబు సైంటిస్ట్ ఏ సౌజన్య సైంటిస్ట్ కిషోర్ కుమార్ సైంటిస్ట్ వ్యవసాయధికారిని ఏ కృష్ణవేణి పాల్గొన్నారు

విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - చోడవరం : ఎం.ఎస్.ఎం.ఈ. - డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ కార్యలయం, విశాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం (డి.ఐ.సి) సహకారంతో మంగళ వారం చోడవరం ఎం.పి.డి.ఓ. మీటింగ్ హాల్‌లో పి.ఎం. విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు ఒకరోజు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. సాంప్రదాయ చేతివృత్తుల వారు, చేతివృత్తుల కార్మికులు, చిన్న వ్యాపారవేత్తల వ్యవస్థాపక సామర్థ్యాలు, ఆర్థిక అవగాహన మరియు డిజిటల్ సంసిద్ధతను బలోపేతం చేయడంలో ఈ సమావేశం కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు హాజరై మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధి మెరుగుదల కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి.కె.పి. ప్రసాద్‌బీ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ, జిల్లా చిన్న అభివృద్ధి అధికారి గోవిందబీ పోస్టల్ శాఖ నుండి శృతి బీ కామన్ సర్వీసెస్ సెంటర్ జగదీష్‌బీ సిహెచ్.శివ శంకర్ బీ పి.ఎం. విశ్వకర్మ అధ్యక్షుడు దిమిల్లి రాజేష్ కె.మణికుమార్, మరియు ఎన్.జి.ఓ. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.ఎస్.ప్రసాద్ తది తరులు పాల్గొన్నారు. లబ్దిదారులకు మార్గదర్శకత్వం, ప్రోత్సాహం మరియు సాంకేతిక సహాయాన్ని అందించడం ద్వారా వారి ఉనికి కార్యక్రమానికి గొప్ప విలువను చేకూర్చిందని తెలియ జేశారు. వివిధ మండలాలు నుండి విశ్వకర్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న గండి రవికుమార్

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలో సోమవారం రాత్రి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాలు సేకరణ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి కోట సంతకాలు సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు వైద్యవిద్యను తక్కువ భారంతో అభ్యసించేందుకు అలాగే పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందాలని దృఢసంకల్పంతో మన నాయకులు మాన్యశ్రీ వై యస్ జగన్మోహనరెడ్డి 17 నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి చాలా కాలేజీలు ఆల్రెడీ ఓపెన్ చేసి మెడికల్ విద్య ను అభ్యసించడం ఉచిత వైద్యసేవలు అందుతున్నాయి అని మిగిలినవి కూడా ప్రోసెస్సింగ్‌తలో ఉంటే వాటిని పూర్తి చేయకుండా ప్రైవేట్ వ్యక్తులకు ఈ కూటమి ప్రభుత్వం అప్పజెప్పుటకు పూనుకుంది అని అదే జరిగితే పేద ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది అని అందుకోసం మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణను వెనుకకు తీసుకొనేవరకు పోరాటం చేస్తుందిఅని తెలియజేస్తూ సంతకాలు సేకరణను చేసారు .ఆయనతో పాటుగా ఉప సర్పంచ్ సిరపరపు వాసు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐడి బాబు, అంగటి సూర్యనారాయణ, ఐ.గోపి, పి.కోటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు బోటు ఇంజన్లు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బోటు ఇంజన్లను మండలంలోని వెంకటనగరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మత్స్యకారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంకా సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు వంకా శివకుమార్, వంకా హరి, పారా గాలి బాబు, మల్లే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొణతాల చేతుల మీదుగా
కశింకోట పీఏసీఎస్ ప్రమాణా స్వీకార మహోత్సవం

విశాలాంధ్ర - కశింకోట : 1957 సంవత్సరంలో ఏర్పడిన కశింకోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్) ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మాజీ మంత్రిఅనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన కారణంగా వారికి నివాళులర్పించి, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్షులు సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా గండిబోయిన కాశీరావు, శిష్టి అప్పారావుకి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలు ఏ భరోసా అయితే కూటమి ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడుని, పవన్ కళ్యాణ్‌ని, నరేంద్ర మోడీని చూసి ఓటు వేశారో ఆ ఓటు సద్వినియోగం అయ్యే విధంగా సామాన్య నిరుపేదల అందరికీ మేలు చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి అని సామాన్య ప్రజలకు న్యాయం జరగాలి, ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు వారింటికి చేరాలని ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం ఇచ్చారో ఆ వాగ్దానాలన్నీ నిలబెట్టుకునేటువంటి కార్యక్రమములో భాగంగా సంక్షేమ కార్యక్రమాలు ఓటమి ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. సహకార బ్యాంకు కూడా సుమారు 20.17 కోట్లు టర్న్ అవర్, షేర్ హోల్డర్లు 5789 మంది , షేర్ ధనం 56.74 లక్షల, 3500 మంది రైతులు రుణాలు, బంగారు రుణాలు 11 కోట్లు, వ్యవసాయ రుణాలు 5 కోట్లు, రూపాయలు, పెట్టుబడులు 2 కోట్లు, ఎఫ్‌డీ, ఆర్‌డి, సిటిడి రూపంలో 3.36 కోట్లు , నిధులు మంజూరు 158.27 లక్షలు, కాకుండా 2020 - 25 సంవత్సరం గాను 16.58 లక్షల రూపాయలతో లాభంలో ఉన్నది అని అన్నారు. ఎప్పుడూ కూడా సహకార బ్యాంకుని మనం కాపాడుకోవాలని అవసరం ఎంతైనా ఉందంటూ, ఇది మన బ్యాంకు, ఇది ప్రైవేటు వ్యక్తుల బ్యాంకు కాదు, వడ్డీల కోసం లాభాల కోసం నడిపే బ్యాంక్ కాదు, ప్రజల క్షేమం గురించి ప్రజలు మేలు జరగడం కోసం వ్యవసాయలు చక్కగా చేసుకోవడానికి వ్యవసాయ మీద వచ్చే ఆదాయం ద్వారా ఆ కుటుంబాలు నిలబడ్డానికి స్థాపించినటువంటి బ్యాంకు అని అన్నారు. ఇప్పుడు ఈ అధ్యక్షులు హయాంలో 20 కోట్లు టర్నోవర్ ఉన్నటువంటి బ్యాంకు టర్నోవర్ సుమారు 50 కోట్ల వరకు తీసుకువెళ్లే అవసరం ఉందని, బ్యాంకు కి ఆదాయం వచ్చే విధంగా వెనక ఉన్న స్థలంలో కశింకోట మండల కేంద్రంగా కళ్యాణ్ మండపం నిర్మించాలని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచన చేశారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు అలాగే ఉప ముఖ్యమంత్రికొణిదల పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనతో అనకాపల్లి జిల్లా నెంబర్ వన్ జిల్లాగా మారే అవకాశం ఉందని దానికోసం ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశ కల్పించే దిశగా, భారీ ప్రాజెక్టులు మన జిల్లాకి కేటాయించడం, హౌసింగ్ కార్పొరేషన్‌కి సంబంధించి హౌసింగ్ లోన్స్, ఇంటి స్థలాల కేటాయింపుల వంటి సమస్యలను ముఖ్యమంత్రి వారికి విన్నవించడం జరిగిందని తద్వారా అతి త్వరలోనే సమస్యకు పూర్తి పరిష్కారం దొరుకుతుందని, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేటటువంటి కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు, ఏపీయూ ఎఫ్ఐడిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపికృష్ణ, జనసేన. బిజెపి. కూటమిసభ్యులు. నాయకులు.కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారిన మత్స్యకారులకు ఒరిగేదేమీ లేదు
జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ మత్స్యకారులకు ఒరిగేదేమీ లేదని, మత్స్యకారుల సమస్యలు సమస్యలగానే ఉంటున్నాయని, మత్స్యకారులను ఓటు బ్యాంకులా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నారని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు ఆరోపించారు. సంఘం కార్యాలయంలో అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. 10 వేలు మంది ఉన్న కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీ, జనాభాలో నాలుగో స్థానం ఉన్న మత్స్యకారులకు మాత్రం బీసీ కార్పొరేషన్ లోని, ఇతర కార్పొరేషన్ లో గాని మత్స్యకారులకు స్థానం కల్పించలేదన్నారు. మత్స్యకారులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని, రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని, పదవులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మైలపల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

4న శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని ఆధ్యాత్మిక క్షేత్రముగా వెలుగొందుతున్న కోమల్లపూడి గ్రామంలో ఉన్న అమరపురి దివ్య అవతార్ శ్రీ విశ్వశాంతి జ్యోతిర్మయి ప్రభువుల వారి శతజయంతి ఉత్సవాలు ఈ నెల నాలుగవ తేదీన ఘనంగా జరపబడుతుందని విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తజనం యావన్మంది విచ్చేసి జ్యోతిర్మయి ప్రభువల వారి దివ్యస్థలి ని దర్శించి బాబా ఆశీస్సులు పొందాలని కోరారు. అదేవిధంగా నాలుగవ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు శాంతి పతాకావిష్కరణ చేసి రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ అనంతరం జ్యోతిర్మయి బాబా భక్త బృందంచే దివ్య ఐక్యరాధన ,దివ్య గ్రంథం, కృతయుగ సద్ధర్మము నుండి ప్రవచనాలు పఠించడం జరుగుతుందని అనంతరం జ్యోతిర్మయి బాబా ఆశ్రమ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుపదుతుందని విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ తెలిపారు.

ఇత్తడి తొడుగుకు రూ.40 వేల విరాళం అందజేత

విశాలాంధ్ర - మునగపాక : స్థానిక సంతబయల రామాలయంలో ద్వారబంధానికి ఇత్తడి తొడుగు నిమిత్తం మునగపాక గ్రామానికి చెందిన శరగడం గోవింద,ఉదయ దంపతుల కుమారుడు అప్పలనాయుడు తనవంతు సాయంగా రూ.40 వేలు విరా ళంగా సోమవారం అందజేశారు. ఆలయ అభి వృద్ధికి పలువురు దాతలు తమవంతు సాయం అంద జేస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు విల్లూరి రామగణేష్,పెంటకోట ఆదిశివ, ఆడారి గోవింద, కర్రి తాతారావు,ఆడారి సంతోష్, పీలా క్రాంతి, మళ్ల ప్రసాద్, దాడి మురళి పాల్గొన్నారు.

7న స్వర్గీయ మొతికా సాంబశివరావు మాస్టారి సంస్మరణ సభ
మునగపాక వారిచే "సిరి గంధం" నాటికి ప్రదర్శన

విశాలాంధ్ర - మునగపాక : రంగస్థలంపై ఉత్తమ నటులుగా తీర్చిదిద్దిన దార్శినికులు స్వర్గీయ మొతికా సాంబశివరావు మాస్టారి సంస్మరణ సభ ఈ నెల 7వ తేదీన "సిరి గంధం"నాటిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నందీశ్వర నాట్య మండలి సభ్యులు తెలియజేశారు. మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. స్థానిక నందీశ్వర కళా ప్రాంగణం, తులసీ కళా వేదిక వద్ద ఆదివారం రాత్రి 7 గంటలకు జరుగు ఈ సంస్మరణ సభ అనంతరం రాత్రి 8 గంటలకు మిత్ర కళా నాట్య మండలి మునగపాక వారిచే "సిరి గంధం"నాటిక ప్రదర్శనకు భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, జెడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ,సీపీఐ నాయకులు పెంటకోట సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, వైసీపీ నాయకులు ఆడారి కాశీబాబు, మునగపాక రైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్, ఆడారి రాంబాబు, బూడిద శ్రీనివాసరావు, మళ్ల రామజోగి పాల్గొన్నారు.

శ్రీడొంకాలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర - మునగపాక : మండలంలో మెల్లిపాక గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ డొంకాలమ్మ తల్లి పండగ మహోత్సవం మంగళ వారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అలాగే యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలీసులు స్థానికంగా నివాసం ఉండాలి
జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర - పాయకరావుపేట : పోలీసులు స్థానికంగా నివాసం ఉండి, ప్రజలతో మమేకమై వారికి సేవలు అందించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. పాయకరావుపేట పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. అనంతరం పోలీసు సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతలు, సమస్యాత్మక గ్రామాలు, గంజాయి, ట్రాఫిక్, చోరీలు పై ఆరా తీశారు. రాత్రి గస్తీలలో సిబ్బంది రేడియం జాకెట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిఎస్పి పి.శ్రీనివాసరావు, సిఐ జి.అప్పన్న, ఎస్సై పురుషోత్తం, ఏఎస్ఐ గోవిందరావు, నాయుడు బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడు అంటేనే అభివృద్ధి.. మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆరోపణలు అవాస్తవం

బలిఘట్టం ఆలయ భూములు సోలార్ ప్రాజెక్ట్ కోసమే.. అది లీజు మాత్రమే

ఏటా రూ. 9.30 లక్షల ఆదాయం వచ్చేలా ఒప్పందం

గతంలో మీ అనుచరులు గ్రావెల్ తవ్వేసి దోచుకున్నది నిజం కాదా?

మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ ధ్వజం

విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మండిపడ్డారు. సోమవారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో జరుగుతున్న వాస్తవ అభివృద్ధిని గమనించ కుండా, లేనిపోని బురద చల్లడం గణేష్ మానుకోవాలని హితవు పలికారు. స్పీకర్ గా గత ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని గవిరెడ్డి తెలిపారు. మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో అరకు కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారని, రూ. 1234 కోట్లతో భారీ యంత్రాల ప్రాజెక్టును, ఎంఎస్ఎంఈ పార్కును తీసుకువచ్చి పారిశ్రామిక ప్రగతికి బాటలు వేశారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాలు వస్తుంటే మాజీ ఎమ్మెల్యే అడుగడుగునా అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. బలిఘట్టం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి సంబంధించిన 30 ఎకరాల భూమిని ధారాదత్తం చేస్తున్నారంటూ గణేష్ చేసిన ఆరోపణలను గవిరెడ్డి తీవ్రంగా ఖండించారు. అక్కడ సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మెగా సంస్థకు భూమిని కేవలం 'లీజు'కు మాత్రమే ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ లీజు ద్వారా ఎకరాకు ఏడాదికి రూ. 31,000 చొప్పున, మొత్తం 30 ఎకరాలకు గాను రూ. 9,30,000 ఆదాయం దేవాదాయ శాఖకు సమకూరుతుందని వెల్లడించారు. అంతేకాకుండా ప్రతి రెండేళ్లకు 2 శాతం లీజు మొత్తం పెరుగుతుందని తెలిపారు. గతంలో వైసిపి హయాంలో ఇదే భూములను గణేష్ తన అనుచరులకు 30ఎకరాలకు గాను కేవలం రూ. 12 వేల మరియు రూ. 23 వేలకు నామమాత్రపు లీజుకు ఇప్పించారని గవిరెడ్డి విమర్శించారు. ఆ మొత్తాన్ని కూడా సక్రమంగా చెల్లించకుండా ఎగ్గొట్టారని, పైగా లీజు ముసుగులో గ్రావెల్ తవ్వేసుకుని లక్షల రూపాయలు వెనకేసుకున్నారని ఆరోపించారు. నర్సీపట్నం ప్రాంతంలో పుట్టని గణేష్ కు ఇక్కడి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, అయ్యన్నపాత్రుడు అంటేనే అభివృద్ధి అని ప్రజలు గమనించాలని కోరారు. ఈ సమావేశంలో నర్సీపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, టిడిపి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ కౌన్సిలర్ పైల గోవింద్ పాల్గొన్నారు.

నక్కపల్లి రెవిన్యూ డివిజన్‌కు తాము వ్యతిరేకం కాదు
యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలి
వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర - మునగపాక : నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌కు తాము వ్యతిరేకం కాదని,అయితే యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ కోరారు.మంగళవారం బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఏ విధంగా అయితే యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించారో అదేవిధంగా యలమంచిలి నియోజకవర్గాన్ని కొనసాగించాలన్నారు.నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో కలపడం వలన ఈ ప్రాంతానికి చెందిన అన్నివర్గాల ప్రజల సమస్యలు వివరించేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.అలాగే ప్రభుత్వం ప్రజలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు తీసుకొనేముందు ఆయా ప్రాంతాల ప్రజలు,ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని,అలాంటిదేమి లేకుండా ఏకపక్షంగా ఎవరి మెప్పుకోసమో ఇటువంటి నిర్ణయం తీసుకోవడం అన్యాయం అన్నారు.అలాగే ఈ నిర్ణయం పై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల అభిప్రాయమైన తీసుకున్నారా లేదా అని ప్రసాద్ ప్రశ్నించారు. దీనిపై ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజలకు సమాధానం చెప్పాలని, మీ అభిప్రాయం కూడా తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకుని ఉంటే రాజకీయాలకు అతీతంగా ఈ సమస్యపై పోరాటం చేసేందుకు అందరితో మీరు కూడా ముందుకు రావాలని కోరారు.యలమంచిలి నియోజకవర్గంలో గల మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, యలమంచిలి మండలాలకు చెందిన అన్నివర్గాల ప్రజలు నిత్యం అనకాపల్లికి రాకపోకలు సాగిస్తారని ఈ నేప థ్యంలో ఎటువంటి సమస్యలున్నా ఆర్డీవో కార్యాలయంలో విన్నవించుకుంటారని, ఇప్పుడు నక్కపల్లిలో కలపడం వలన వీరంతా సుమారు 50,60 కిలోమీటర్ల దూరం వెళ్లి సమస్యలు విన్నవించు కోవాల్సి వస్తుందన్నారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ పెంటకో సోము సత్యనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, పాల సంఘం అధ్యక్షుడు దొడ్డి బుజ్జి, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, వైసీపీ నాయకులు దాసరి అప్పారావు, బొడ్డేడ బుజ్జి, ఆడారి కాశీబాబు, నరాలశెట్టి సూర్యనారాయణ, బొద్దపు శ్రీరామమూర్తి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోలుగుంట పీహెచ్సీని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర - రోలుగుంట : రోలుగుంట పీహెచ్సీని డిప్యూటీ డిఎంహెచ్ఓ కె.వీరజ్యోతి మంగళవారం పరిశీలించారు. నెలలో తొలి మంగళవారం నిర్వహించే 'ఆశాడే' సమావేశంలో ఏఎన్ఎంలు, ఎంపీహెచ్వోలు, ఆశా కార్యకర్తలకు తల్లి-శిశు ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యత, పల్స్ పోలియో, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నివారణ, ప్రమాద సూచక కేసుల గుర్తింపు, ఇంటింటా ఆరోగ్య సేవల అమల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్సీలో వైద్య సదుపాయాలు, శానిటేషన్, ఔషధ నిల్వలను కూడా ఆమె పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డా.మాజిద బేగం, ఎంపీహెచ్వోలు కృష్ణ, గోవిందు మరియు హెచ్ఎస్లు షాజహాన్, వరాహలమ్మ పాల్గొన్నారు.

డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ల దరఖాస్తుల గడువు డిసెంబర్ 15 వరకు పొడిగింపు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా జిల్లాలో డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి ఉన్న సంస్థలు డిసెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. యువతలో నైపుణ్యపూర్వక డ్రైవింగ్ స్కిల్స్ అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు పెంచడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. 10 లక్షల జనాభాకు ఒక డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ చొప్పున మంజూరు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు జిల్లా రవాణా శాఖాధికారి వివరించారు. ఆసక్తి గల సంస్థలు డీపీఆర్ నకలు సంబంధిత అటాచ్మెంట్లతో కలిసి దరఖాస్తులను జిల్లా రవాణాధికారి కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తు చేసే సంస్థ ఎన్జీఓ, ట్రస్ట్, కోఆపరేటివ్ సొసైటీ లేదా తయారీదారుల ఫర్మ్ అయి ఉండాలని, ఎన్జీఓ అయితే దర్పన్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. గత మూడు సంవత్సరాల ఆడిట్ రిపోర్టులు, టర్నోవర్ సర్టిఫికేట్లు సమర్పించాలి. అలాగే సంస్థకు సొంతంగా లేదా కనీసం పది

సంవత్సరాల లీజుతో రెండు ఎకరాల స్థలం, సిమ్యులేటర్, ట్రైనింగ్ వాహనాలు, వర్క్షాప్, క్లాస్ రూమ్స్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలు సిద్ధంగా ఉండాలన్నారు. సమర్పించిన అన్ని దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆమోదం కోసం పంపబడతాయని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం డీటీఓ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పని చేయాలి

జిల్లాలో నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేసి, సేవలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు , జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. గత నెల నవంబర్ 8వ తేది న కలెక్టర్ సమావేశ మందిరం లో జిల్లా రెడ్ క్రాస్ నూతన అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలు జిల్లా రెవెన్యు అధికారి , జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుల సమక్షంలో నూతన కార్య వర్గ ఎన్నిక నిర్వహించారు. అనంతరం జిల్లా రెడ్ క్రాస్ నూతన కమిటీ చైర్మన్ గా జి.శేషుకుమార్, వైస్-చైర్మన్గా పప్పల సురేష్, కోశాధికారి పి.కృష్ణంరాజు సభ్యులు గౌరిపతి, పి. రాజేశ్వర్ ప్రసాద్ కె.వి.ఎస్. ప్రకాశ రావు తో పాటు 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు నూతనంగా ఎన్నికైన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కలెక్టర్ ను కలిసి రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టనున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు, జిల్లా స్థాయిలో అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజాసేవకు తమ వంతు కృషిని సమర్పించుకుంటామని తెలిపారు. కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి పాల్గొన్నారు.

మండలంలో కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న సచివాలయాలు

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలంలో పీకే గూడెం, పెద్ద జగ్గంపేట, ఎస్ బి పట్నం, గునుపూడి సచివాలయాలలో సిబ్బంది లేకపోవడంతో కాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నాయి. మంగళవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిన్నయ్య నాయుడు సచివాలయాల సందర్శించగా పీకే గూడెం గ్రామంలో వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే ఉన్నట్లు, అతను కూడా నాలుగు గ్రామాలకు ఇన్చార్జిగా పనిచేస్తున్నట్లు తెలిపారని చెప్పారు. మండలంలో డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు 17 మంది ఉండాల్సి ఉండగా ఇద్దరు ముగ్గురు మాత్రమే అక్కడక్కడ ఉన్నారని అన్నారు. ఇదేవిధంగా సచివాలయాలు పనిచేస్తూ ఉంటే ప్రజలకు ఏ విధంగా మెరుగైన సేవలు అందిస్తుంది ఈ ప్రభుత్వం అని అన్నారు. అనేకమంది లబ్ధిదారులు సచివాలయానికి వచ్చి సిబ్బంది లేకపోవడంతో తిరిగి వెళ్ళిపోతున్న సందర్భాలు అనేకమని, వెంటనే అధికారులు స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశం ఉంటే తక్షణమే సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, లేనిపక్షంలో పోరాటానికైనా సిద్ధమని చిన్ననాయుడు తెలిపారు.

4వ రోజుకు చేరుకున్న విశ్వశాంతి చండీయాగం



విశాలాంధ్ర - అనకాపల్లి : లోక కళ్యాణార్థమై నవాహ్నిక దీక్షతో శివ పంచాయతన పూర్వక శత చండీయాగ మహోత్సవం మంగళవారం నాల్గవ రోజు సుప్రభాత సేవతో ప్రారంభమైంది. అనంతరం యాగ ప్రారంభానికి ముందు రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రెజేటీ శ్రీ రామా చార్యుల వేదమంత్రాల మధ్య రేజేటి చక్రవర్తి,కన్నబాబు,మారుతి ఆధ్వర్యం లోరుద్రాభిషేకాలు దంపతులు తో నిర్వహించారు.అనంతరం తాళ్లపాక అన్నమాచార్యుల వారి 12వ తరం వారసులు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి నిత్య సుప్రభాత సేవ, ఏకాంత సేవ సంకీర్తన ఆచార్యులు శ్రీవారి నిత్య కళ్యాణ మహోత్సవ కన్యాదాతలు తాళ్లపాక అన్నమాచార్యులు ప్రత్యేక అతిథిగా యాగశాలకు విచ్చేసారు. వారిని రేజేటి రామాచార్యుల ఆధ్వర్యంలో కన్నబాబు చక్రవర్తి మారుతీలు మేళ తాళాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి యాగశాలకు తీసుకువచ్చారు. యాగశాల, యాగ నిర్వహణ అక్కడ జరిగిన కార్యక్రమాలు చూసి తన ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆయన భక్తులతో ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం హనుమత్ వ్రతం,సింధూర పూజ కుంకుమ పూజ జరిపారు. ఈ కార్యక్రమంలో చండి ఉపాసకులు, వేద పండితులు, మాజీమంత్రి, టిడిపి నాయకులు దాడి వీరభద్రరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

గ్రామ స్థాయి నుంచి యాదవ సంఘాన్ని బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల నియోజవర్గ యాదవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ముల్లి సన్నిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ యాదవ సంఘం ఆత్మీయ సమావేశం సందర్భంగా అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబురావు మాట్లాడుతూ సంఘానికి దశా దిశా నిర్దేశం గ్రామీణ స్థాయి నుంచి యాదవ సంఘం బలోపేతం చేసి మరింత అభివృద్ధి దిశలో ప్రయాణం చేసేందుకు కఅషి చేయాలని ఆయన అనకాపల్లి జిల్లాలో యాదవులు అభివఅద్ధికి ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు యాదవుల భాగ్యస్వామ్యంతో అందించాలని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. జిల్లాలో యాదవులకు ఏ విధమైన అన్యాయం జరిగినా జిల్లా యాదవ సంఘం ముందుంటుందని ఆయన అన్నారు. నియోజవర్గ అధ్యక్షులు మొల్లి సన్నిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతినెల సమావేశాలు నిర్వహించాలని దీనికి యాదవ సంఘం నాయకులు అందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో పలువురు వర్తకులు మాట్లాడుతూ సంఘానికి దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడ్డ మొల్లి సన్నిబాబు కు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాలుగు మండలాలకు నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాడుగుల మండలానికి అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కోన నాగేశ్వరరావు, చీడికాడ మండలానికి అధ్యక్షులుగా దాలిబోయిన చెల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పంచదార దేవుళ్ళు, కే.కోటపాడు మండలానికి అధ్యక్షులుగా నంబారి అప్పారావు ప్రధాన కార్యదర్శిగా బంధం రాము, దేవరాపల్లి మండలానికి అధ్యక్షులుగా కోన ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా సబ్బి వెంకటరమణ కమిటీలను జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నియమించారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు బర్నకాన నరసింహమూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు జిల్లా నాయకులు చల్లా నానాజీ దాలి బోయిన రాముగా గోవిందు ఉపాధ్యక్షులు ఎలమంచిలి ధర్మారావు పంచదార సూరిబాబు కన్నారావు మాడుగుల నియోజకవర్గ ఉపాధ్యక్షులు నంబరు అప్పారావు నాలుగు మండలాల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ. లక్ష విరాళం అందజేత

విశాలాంధ్ర - మునగపాక : మేజర్ పంచాయతీ మునగపాకలో గ్రామీణ యువజన మందిరానికి శాశ్వత నిధి అక్షరాలా లక్ష రూపాయలు విరాళం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మంగళవారం గ్రామీణ యువజన మందిరం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, గ్రామీణ యువజన మందిరం అధ్యక్షులు ఆడారి శ్రీకాంత్, ఆడారి గంగ మహేష్,ఆడారి కాశీ బాబు, ఆడారి రాంబాబు,ఆడారి సూరి చంద్ర రామా రావు, ఆడారి లక్ష్మణరావు, మళ్ల రామజోగి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని పెదపూడి అగ్రహారంలో స్థానిక ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాలను దుష్ప్రభావాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని, మాదకద్రవ్యాలను నిర్మూలిస్తే భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తామని అదేవిధంగా రోడ్డుపై ప్రయాణించేవారు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

సీఎం సహాయనిధి అందజేత

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని సీతయ్యపేట గ్రామానికి చెందిన పసుపులేటీ రాజుబాబు భార్య రామలక్ష్మికి ఇటీవల ప్రమాదవశాత్తు చేతికి దెబ్బ తగలడంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. అయితే రాజుబాబు కుటుంబం ఆర్థిక ఇబ్బందులు గమనించి చలించిపోయిన గ్రామ సర్పంచ్ ఇందిరా శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ మరియు అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 20వేల రూపాయల చెక్కును సర్పంచ్ ఇందిరా శ్రీనివాస్ సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీష్, జనసేన ఇంచార్జ్ రాంకీ చేతుల మీదుగా పసుపులేటి రాజుబాబు కుమారుడు వెంకటేష్ కు చెక్కు రూపంలో అందించడం జరిగింది.

అకడమిక్ ఇన్స్ట్రక్టర్లు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వం 2025 26 సంవత్సరానికి గాను అకడమిక్ ఇన్స్ట్రక్టర్లు నియామకానికి ఐదు నెలల కాలానికి గాను తాత్కాలికంగా నియమించేందుకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి 2 బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్లకు 12,500, ఎస్జిటిలకు పదివేలు రూపాయలు ప్రతినెల సమగ్ర శిక్షా ఫండ్స్ నిధులతో గౌరవ వేతనం ఇవ్వబడుతుందని ఎంపికైన అభ్యర్థులు ఈనెల 8వ తేదీ నుండి వచ్చే సంవత్సరం మే ఏడో తేదీ వరకు విధులు నిర్వహించాలని ఆసక్తి కలిగిన వారు ఈనెల 5వ తేదీ లోపు ఎమ్మార్సీ కు దరఖాస్తు సమర్పించాలని దరఖాస్తు చేసుకున్న వారి మెరిట్ ఆధారంగా ఎంపిక తో పాటుగా స్థానికులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎంపిక ప్రక్రియ నియామకాలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి 2 బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే గ్రామాలలో ప్రశాంతత : ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ఆధ్యాత్మికతతోనే గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండ లంలో నరేంద్రపురం గ్రామంలో జరిగిన శ్రీనూకాంబిక అమ్మవారి పండుగ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు స్థానిక ఉత్సవ కమిటీ వారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా నూతన మోర్చాల అధ్యక్షులకి సన్మానం

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని స్థానిక మండలం బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళ వారం నూతన మోర్చాల అధ్యక్షులుకి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గొంప నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతనంగా అనుబంధ కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీల్లో సబ్బవరం మండలం యాతపాలెం గ్రామానికి చెందిన శరగడం శంకర్రావుకి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా, అమృతపురం గ్రామానికి చెందిన గౌటివాడ సామ్రాట్ కుమార్‌కి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. బిజెపి పార్టీ జిల్లా కమిటీల్లోకి సబ్బవరం మండలానికి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులుకి స్థానం కల్పించడం పై హర్షం వ్యక్తం చేసారు.సబ్బవరం మండలంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు తోడ్పాడాలని అన్నారు.ఈ సందర్భంగా శరగడం శంకర్రావు, గౌటివాడ సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి జిల్లా స్థాయిలో బాధ్యత లు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌కి, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు కి జిల్లా కోర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపుతూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, మండలం ప్రధాన కార్యదర్శి మండల స్వామి చక్రవర్తి, దాడి రామానాయుడు, గొంప పెంటరావు, ఆకాష్ కుమార్, ప్రభు కుమార్, కండిపల్లి ఈశ్వరరావు, నాగల వెంకటలక్ష్మి, జవ్వాని శ్రీను, గండి కనకరాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చోడవరం : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా మంగళ వారం చోడవరం మండలం గవరవరం పి.హెచ్.సి వద్ద ఆశా కార్యకర్తలు గోడపత్రిక ఆవిష్కరించారు. సిఐటియు ఏర్పడిన 55 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారి విశాఖపట్నంలో ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ సభ లు జయప్రదానికై కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి కురచా వరలక్ష్మి, బొద్దాన రామలక్ష్మి, రాయపురెడ్డి సంతోషి కుమారి, తార, సంధ్య, బొద్దాన లక్ష్మి తదితర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన టిప్పర్ లారీ

విశాలాంధ్ర - చోడవరం : చోడవరంలో సంజీవనీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దగ్గర టిప్పర్ లారీ ఆగి వున్న కారు ను ఢీ కొట్టింది. దీనిపై స్థానికులు కథనం మేరకు ఏపి 35ఏ ఎఫ్ 4595. గల కారు సంజీవని హాస్పిటల్ దగ్గర పేషెంట్ ను తీసుకుని వెళ్దామని కారు ఆగింది. ఆగిన కారును ఏపీ 39 డబల్యూ. హెచ్ 4465 . టిప్పర్ లారీ ఢీ కొట్టింది అని స్థానికులు చెబుతున్నారు. వివరాలు తెలియవలసి ఉంది. ఎటువంటి ప్రమాదం జరగలేదు.

గాంధీ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకము ఆధ్వర్యంలో" గాంధీ గ్రామ పంచాయతీలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం "మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల రెండు నుంచి 8వ తేదీ వరకు దత్తత గ్రామంలో ఈ శిబిరం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ,సర్పంచ్ గాడి అప్పారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు నిర్వహించి చాలా ఏళ్ళు అయ్యిందన్నారు. ఇలాంటి క్యాంపులు వల్ల విద్యార్థుల్లో జాతీయతాభావము సేవా గుణము, మానవతా దృక్పథం అలవర్చుకుని వ్యక్తిత్వ వికాసంతో బయటికి వెళ్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథి సర్పంచ్ గాడి అప్పారావు మాట్లాడుతూ మా గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభదాయకమని, అలాగే ప్రజలకు న్యూట్రిషన్, పచ్చదనము పరిశుభ్రత,మొదలు విషయాల గురించి తెలియజేయవలసిందిగా కోరారు. ముఖ్య అతిథి రిటైర్డ్ పాలిటిక్స్ లెక్చరర్ ఎన్ దేముడు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని శ్రీకృష్ణుడు బోధించిన గీతా సారాన్ని మనిషి ఎడల మానవతా దృక్పథాన్ని ప్రదర్శించాలని విద్యార్థులకు బోధించారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి.సత్యవతి,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి ,డి మాల్యాద్రి,బిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కలిసిన చొక్కాకుల వెంకటరావు

విశాలాంధ్ర- సబ్బవరం : పెందుర్తి నియోజకవర్గ సుజాతనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు,పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ని భారతీయ జనతా పార్టీ నాయకులు చొక్కాకుల వెంకట్ రావు మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాల్వతో ఘనంగా సత్కరించారు.